క్లుప్తంగా

పారిశుద్ధ్య పనుల పరిశీలన

గండేడ్: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని ఎంపీఓ శంకర్‌నాయక్ తెలిపారు. జంగంరెడ్డిపల్లిలో శుక్రవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేయించడంలో కార్యదర్శులు ముందుండాలని, దోమల మందులను పిచికారీ చేయించాలన్నారు. సర్పంచ్‌లు పనులు చేయించడంలో కూడా స్పందించి పనులు చేయించాలని సూచించారు.

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

గండేడ్: ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ తహసీల్దార్ ఇంతియాజోద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో బీఎల్‌ఓలకు, కార్యదర్శులకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకునేందుకు జాబితాలో పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. బీఎల్‌ఓలు, కార్యదర్శులు నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వీఆర్‌ఏలు, కార్యదర్శులు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని స్థానిక అశోక్ టాకీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ రామ్, రిటైర్డ్ ఎస్‌ఐ లక్ష్మీనరసింహ ప్రారంభించారు. ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అన్నదానాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల అమావాస్య రోజు ఇదే స్థలంలో అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. దాదాపు 500 మందికి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు రామేశ్వర్, రాంచంద్రయ్య, సతీష్‌కుమార్, సంతోష్, రమేష్, సాయి, నిఖిత్, కృషిత్ పాల్గొన్నారు.

మార్కెట్ బంద్

దేవరకద్ర: అమావాస్య కారణంగా దేవరకద్ర మార్కెట్ శుక్రవారం మూసి వేశారు. ప్రతి అమావాస్యకు మార్కెట్‌కు సెలవు ఇస్తారు. దీంతో ఎలాంటి లావాదేవీలు కొనసాగలేదు. శనివారం తిరిగి లావాదేవీలు జరగడంతో పాటు ఈనామ్ టెండర్ల ద్వారా కొనుగోళ్లు జరుగుతాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వరి ధాన్యం సీజన్ చివరి దశకు వచ్చింది.

నేటి నుంచి ఉత్సవాలు

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో శనివారం నుంచి బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభమవుతాయని శుక్రవారం నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బొడ్రాయి దేవత పూజా కార్యక్రమాలను, ఆదివారం హోమం, సాయంత్రం గ్రామంలో ఊరేగింపు, అభిషేకం, సోమవారం ఉదయం బొడ్రాయి ప్రతిష్ఠ, నీళ్లుపోయడం, 12గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం బోనాల కార్యక్రమం ఉంటాయని వివరించారు.

చండీ హోమం

జడ్చర్ల టౌన్: పట్టణ శివారులోని గిరి అష్టలక్ష్మి క్షేత్రం ఆశ్రమంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విజయలక్ష్మి, రాజేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతికపోటీలు

జడ్చర్ల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం సాంస్కృతిక, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నమ్మ, లెక్చరర్లు సుభాషిణి, నరసింహరావు, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు కిషన్‌రెడ్డి రాక



పాలమూరు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ఏర్పాట్లు పరిశీలించారు. బీజేపీ నేతలు రైల్వే అధికారులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభం చేయనున్న మహబూబ్‌నగర్– విశాఖపట్నం రైలు ఏర్పాట్లపై ఆరా తీశారు. మొదట కేంద్ర మంత్రి బీజేపీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటిగంటకు విలేకరుల సమావేశం నిర్వహించి ఆ తర్వాత రైలు ప్రారంభం చేయనున్నట్లు వీరబ్రహ్మాచారి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యం, పాండురంగారెడ్డి, సుబ్రహ్మణ్యం, అంజయ్య, నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ

దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకారంలో పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం, అనంతరం అమ్మవారి పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

త్వరగా పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్

- మన ఊరు – మనబడిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మన ఊరు మనబడి పనులపై శుక్రవారం సమీక్షించారు. ఇప్పటివరకు మన ఊరు మనబడి కింద పూర్తయిన పాఠశాలల పనులు, పెయింటింగ్ పూర్తి అయినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్న వివరాలను మండలాల వారీగా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పెయింటింగ్ వేసేందుకు ఇంకా కొలతలు ఇవ్వని ఎంఈఓ లు తక్షణమే ఆ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాలల గ్రౌండింగ్ ను ఆయన సమీక్షిస్తూ ప్రోగ్రెస్ లో ఉన్న పాఠశాలల్లో పనులకు సంబంధించి తక్షణమే రికార్డు చేయాలని, పాఠశాలల ప్రారంభం నాటికి ఎట్టి పరిస్థితులలో పనులన్నీ పూర్తిచేసేలా ఇంజినీరింగ్ అధికారులతో పాటు, విద్యాశాఖ అధికారులు సైతం దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పాఠశాల పనులపై కూడా పురోగతి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి లక్ష్యం సాధించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని కలెక్టర్ రవినాయక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో 12 రోజుల పాటు విద్యార్థులకు ఫ్రీ ఫోర్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఉన్నతంగా చదివితేనే ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్వీయ అనుభవంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని కూడా ఇంటి వద్ద నిజ జీవితానికి అన్వయించేలా ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కూడా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను సైతం ఉపయోగించుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీధర్, వెంకట్‌రెడ్డి, జనార్దన్, శ్రీకాంత్, అనురాధ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రైతు పక్షపాతి



నవాబుపేట: వివిధ రకాల పథకాలు తీసుకువచ్చి రైతు పక్షపాతిగా కేసీఆర్ మారాడని సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, అబ్దుల్లా అన్నారు. ఇప్పటూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ గౌసియాబేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతుబీమా, రైతుబంధు లాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. ఎంపీటీసీ లక్ష్మీబాయి, నవనీత్, నర్సింహులు, చెన్నయ్య, కారూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, రైతు బంధు కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

త్వరితగతిన ఛేదించాలి

అడ్డాకుల: పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే కేసులను త్వరితగతిన ఛేదించాల్సిన అవసరముందని మహబూబ్‌నగర్ డీఎస్పీ మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఠాణాను శుక్రవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా కేసుల నమోదు, పురోగతి గురించి చర్చించారు. నేరం చేసిన వారికి కోర్టులో శిక్ష పడే విధంగా పోలీసులు పని చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే వారితో సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో సీఐ రజితారెడ్డి, ఎస్‌ఐ మాధవరెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సెలవుల్లోగా బదిలీలు చేపట్టాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం ఈ సెలవుల్లోగా తాత్కాలిక పద్ధతిలో బదిలీలు చేపట్టాలని టీఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, మహ్మద్‌ముస్తఫాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు తీర్పు అనంతరం రెగ్యులర్ బదిలీలు చేపట్టాలని తెలిపారు. సీపీఎస్ పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని, డీఏలు ప్రకటించాలని, జూలై 1 నుంచి కొత్త వేతన సవరణను తీసుకురావాలని డిమాండ్ చేశారు.

21 నుంచి వార్షికోత్సవాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: అప్పన్నపల్లిలోని తిరుమలహిల్స్‌లో వెలసిన త్రినేత్ర దశభుజ వీరాంజనేయస్వామి దేవస్థానం పంచమ వార్షికోత్సవాలు ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీమత్ ఎంబెరుమనార్ పీఠం ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 21న విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, దీపారాధన, అంకురారోహణం, వాస్తుపూజ, 22న సుప్రభాత సేవ, ఆరాధన, ధ్వజారోహణం, అష్టోత్తరశత కలశ, అగ్నిప్రతిష్ఠ, మూల మంత్రహోమం, శ్రీహనుమాన్ చాలీసా హోమం, 23న విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం, ద్వాదశ ఆరాధన, ధ్వజారోహణం, 24న సుప్రభాత సేవ, ఆరాధన, మహాపూర్ణాహుతి, శ్రీ పుష్పయాగం, త్రిదండి శ్రీమన్నారాయణ శ్రీనివాస వ్రతధార రామానుజ జీయరు స్వామివారి అనుగ్రహభాషణం ఉంటుందని పేర్కొన్నారు. వార్షికోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

ప్రారంభమైన పారిశుద్ధ్య పనులు



మర్లులో పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ప్రదీప్‌కుమార్



లక్ష్మీనగర్ కాలనీలో చెత్త సేకరిస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభమైంది. ఆయా వార్డులలో పారిశుద్ధ్య కార్మికులు గల్లీలలోని మోరీలు, రోడ్లను శుభ్రం చేశారు. ముఖ్యంగా పాతబస్టాండు మలుపులో, న్యూటౌన్‌లోని, టీడీగుట్ట తదితర ప్రాంతాల్లో ఉన్న పెద్ద నాలాలలో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారం తొలగించారు. మొదటిరోజు జిల్లా కేంద్రంలోని మర్లు, టీచర్స్‌కాలనీ, వడ్డెరబస్తీలను మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి తగు సూచనలిచ్చారు. కాగా కార్యక్రమం ఈనెల 27 వరకు కొనసాగనుంది.

హరితంతో ఆరోగ్య జీవితం



బాలానగర్: స్వచ్ఛత, పచ్చదనంతో గ్రామాలు ఆరోగ్యవంతంగా మారతాయని మండల ప్రత్యేక అధికారి, ఇండస్ట్రీ జీఎం బాబురావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో శుక్రవారం ఎంపీడీఓ కృష్ణారావుతో కలిసి పర్యటించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళిలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఈజీఎస్ పనులు చేసేందుకు కూలీలను సిద్ధం చేయాలని, వారి కనీస అవసరాలను తీర్చాలని అన్నారు. సర్పంచ్ రాంరెడ్డి, గ్రామ యువకులు ఉన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ ఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంజుల, రమేశ్ డిమాండ్ చేశారు. వారు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 33వ రోజుకు చేరిన సందర్భంగా మాట్లాడారు. టీటీడీ కల్యాణ మండపం వద్ద చేపట్టిన సమ్మెలో వీఓఏలే బొడ్డెమ్మలు వేసి నిరసన తెలిపాలరు. కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు వసియా బేగం, మొగులయ్య, ఆంజనేయులు, శ్రీలత, రమాదేవి, వెంకటయ్య, కవిత, దేవమణి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



'నిబంధనలకు విరుద్ధంగా తరగతుల నిర్వహణ'

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని డీఐఈఓకు ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వామి, మహేష్, కరుణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌కు అవార్డు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : జిల్లా కేంద్రం సుభాష్‌నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ అధ్యక్షుడు మణి ఆనంద్‌కుమార్‌కు ఆపద్బాంధవ అవార్డు లభించింది. ఏపీలోని నెల్లూరు జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో చైర్మన్ దామమధుసుదన్‌రావు, కావలి ఆర్‌డీఓ శివానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన శుక్రవారం అందుకున్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..



మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

మహబూబ్‌నగర్ రూరల్: వీఆర్‌ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంతో పాటు రెగ్యులర్ పే స్కేల్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో నిర్ణయించడం సంతోషించ దగ్గ విషయమని టీజీఓ జిల్లా అధ్యక్షుడు రాజ్‌గోపాల్ అన్నారు. కేబినేట్ నిర్ణయంపై శుక్రవారం హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వీఆర్‌ఏలు యాదగిరి, శేఖర్, గోవర్దన్, రవి, శ్యామ్, శ్రీను, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: వీఆర్‌ఏలకు పే స్కేలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలపడంతో స్థానిక వీఆర్‌ఏలు శుక్రవారం అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. టీఎన్‌జీఓ అధ్యక్షుడు తిరుపతయ్య, వీఆర్‌ఏల అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, సరస్వతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాజశేఖర్, చంద్రశేఖర్, మంగమ్మ, అరుణమ్మ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో నిర్వహించిన పాలభిషేకం కార్యక్రమంలో వీఆర్‌ఏలు కరుణాకర్, శ్రీనువాసులు, బాలస్వామి, శివప్రసాద్, ఖాసీం, చెన్నయ్య,గౌస్, నాగమణి, కలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు



అన్నారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మహమ్మదాబాద్: ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. పల్లెబాటలో భాగంగా శుక్రవారం నంచర్ల, ఎన్కిచెరువుతండా, ముందలితండా, అన్నారెడ్డిపల్లి, మహమ్మదాబాద్, చిన్నాయపల్లి, షేక్‌పల్లి, మంగంపేట్‌తాండాల్లో పర్యటించారు. వచ్చే రెండు నెలల్లో రూ. లక్ష రుణమాఫీతో పాటు అర్హులైన వారికి స్వంత స్థలాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించనున్నట్లు వివరించారు. ఆయా గ్రామాల్లో పింఛన్లు రాలేదని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఎప్పుడిస్తారని కొందరు అడగటంతో త్వరలో ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వరిధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్‌తో మాట్లాడతానని అన్నారు. నంచర్ల గేట్ వద్ద రాయితీ విత్తనాల పంపిణీ చేపట్టారు. నంచర్లలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేశారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో మెరుగైన వైద్య సేవలు

జడ్చర్ల: రోగులకు ప్రభుత్వం ఆస్పత్రుల నుంచి మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య తెలిపారు. గంగాపూర్ పీహెచ్‌సీలో శుక్రవారం జన ఆరోగ్య సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్లలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేశారని, త్వరలోనే ప్రారంభించనున్నారని వివరించారు. పెద్ద ఆదిరాలలో కొత్తగా పీహెచ్‌సీ ఏర్పాటుతో పాటు 13 సబ్‌సెంటర్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కేసీఆర్ కిట్ లబ్ధిదారుకు అందజేశారు. డీఎంహెచ్‌ఓ కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భాస్కర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, డాక్టర్ శివకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గేటు మూతతో వ్యాపారాలకు దెబ్బ!



దేవరకద్రలో నిర్మానుష్యంగా మారిన రైల్వే గేటు ప్రాంతం

- బస్టాండ్‌లోకి రాని బస్సులు

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే గేటును మూసి వేయడంతో వ్యాపారాలు మూత పడుతున్నాయి. గేటుకు అటూఇటూ రోడ్డు పక్కన ఉన్న వ్యాపారాలన్నీ వెల వెల బోతున్నాయి. ఇప్పటికే కొందరు దుకాణాలు మూసివేయగా, మరికొందరు ఖాళీ చేయకుండా ఎదురుచూస్తున్నారు. ఇక కొత్త బస్టాండ్ ప్రాంతం వద్ద కూడా ప్రజల సందడి తగ్గింది. చాలా బస్సులు శుక్రవారం బస్టాండ్‌లోకి రాకుండానే నేరుగా రాయచూర్, హైదరాబాద్ మార్గంలో వెళ్లిపోయాయి. మహబూబ్‌నగర్ వైపు నుంచి వచ్చే బస్సులు పశువుల సంత వద్ద, రాయచూర్ వైపు నుంచి వచ్చే బస్సులు భవితా కళాశాల వద్ద నిలుపుతున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్వోబీ నిర్మాణం ఇరుకుగా ఉన్న కారణంగా వాహనాలు యూటర్న్ తీసుకోడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయి. ఇక ఆర్వోబీపై నుంచి మాత్రమే రాక పోకలు సాగించే వీలుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అన్ని పార్టీల నాయకులు తమ పంతాలను పక్కకు పెట్టి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య జఠిలం కాక ముందే పట్టణ ప్రజల కోసం గేటు తెరవడం లేక అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయించడంపై నేతలు దృష్టి సారించాలని అంటున్నారు.

అన్నమయ్య సంకీర్తనల ఆలాపన



సంకీర్తనలు ఆలపిస్తున్న గద్వాల చంద్రశేఖరరావు బృందం

స్టేషన్ మహబూబ్‌నగర్: అన్నమయ్య వాణీ లలిత సంగీత విద్యాలయం ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు గద్వాల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రతి గుడిలో అన్నమయ్య వెన్నెల పాటల పంట' కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. స్థానిక తిరుమలహిల్స్‌లోని త్రినేత్ర దశభుజ వీరాంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం గద్వాల చంద్రశేఖరరావు బృందం ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సేవలు చిరస్మరణీయం



మాచన్‌పల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



జడ్చర్లలో..

మహబూబ్‌నగర్ రూరల్: పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహన్ పిలుపునిచ్చారు. మాచన్‌పల్లిలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయ చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వి.హన్మంతు, నాయకులు ఖాదర్, నర్సిములు, మొగిలయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్ : నేటి సమాజానికి పుచ్చలపల్లి సుందరయ్యలు కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. పట్టణంలోని బోయపల్లి గేట్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

జడ్చర్ల: పుచ్చలపల్లి సుందరయ్య సేవలు చిర్మసరణీయమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీఐటీయూ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లి ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పరశురాం, మున్న, నాగరాజు, రాములు, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కురుమూర్తి, మైబు, నరసింహ, బాలనర్సింహ, బాలరాజు, సుదర్శన్, కాశీం, ప్రసాద్ నివాళి అర్పించారు.